గణిత శాస్త్ర ఉపగమాలు, పద్ధతులు

1. ఆగమన పద్ధతిని ప్రచారం చేసినవారు?

జ. పెస్టాలజి

2. విద్యార్థులు స్వయం వ్యాసంగ పద్ధతిని పాటించే బోధనా పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

3. ఆగమన పద్ధతి నియమాలు?

జ. ప్రత్యేకం నుంచి సామాన్యంకు, ఉదాహరణ నుంచి సూత్రానికి, మూర్తం నుంచి అమూర్తానికి

4. విద్యార్థిలో ఆలోచన, పరిశీలన, ప్రయోగాత్మకత అభివృద్ధి చెందించే బోధన పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

5. '∧' సమితిలోని మూలకాల సంఖ్య n అయిన 'A' కు గల ఉపసమితుల సంఖ్య 2^n అని బోధించ డానికి ఉపయోగించే బోధనా పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

6. సూత్రీకరణ పద్ధతి అని దేన్నంటారు?

జ. ఆగమన పద్ధతి

7. ఆగమన పద్ధతి లక్షణాలు?

జ. తార్కిక పద్ధతి, ఇంటి పనిని తగ్గిస్తుంది, మనోవైజ్ఞానిక పద్ధతి

8. ఆగమన పద్ధతిలోని దోషాలు?

జ. శ్రమతో కూడినది, కాలహరణం ఎక్కువ, ఉన్నత స్థాయికి పనికిరాదు

9. నిగమన పద్ధతిని ప్రచారం చేసినవారు?

జ. కొమినియన్

10. నిగమన పద్ధతి లక్షణం కానిది?

జ. బట్టీపట్టనవసరం లేదు

11. నిగమన పద్ధతి సూత్రం కానిది?

జ. తెలిసిన విషయాల నుంచి తెలియని విషయాలకు

12. అభ్యసన, పునశ్చరణ స్థాయిలకు తగిన పద్ధతి?

జ. నిగమన పద్ధతి

13. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిల కంటే ఉన్నత స్థాయి విద్యార్థులకు తగినది?

జ. నిగమన పద్ధతి

14. నిగమన పద్ధతిలోని దోషాలు?

జ. ఆలోచన, వివేచనలకు తావివ్వదు, విద్యార్థులు స్తబ్ధులుగా ఉంటారు, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయదు.

15. సారాంశం నుంచి దత్తాంశానికి పోయే సూత్రంపై ఆధారపడిన బోధనా పద్ధతి?

జ. విశ్లేషణ పద్ధతి

16. విద్యార్థుల్లో ఒరిజినాలిటి(ఉపజ్ఞతను) పెంపొందించే బోధన పద్ధతి?

జ. విశ్లేషణ పద్ధతి

17. విశ్లేషణ పద్ధతి గుణం కానిది?

జ. సుదీర్ఘమైన పద్ధతి

18. సమస్యను సాధించే విధానాన్ని మాత్రమే తెలిపే పద్ధతి?

జ. విశ్లేషణ

19. ''సమాంతర చతుర్భుజాన్ని ఏ కర్ణం అయినా సమద్విఖండన చేస్తుంది' ను బోధించడానికి అనువైన బోధనా పద్ధతి?

జ. విశ్లేషణ పద్ధతి

20. విడిగా ఉన్న అంశాలను ఏకం చేయడమే?

జ. సంశ్లేషణ

21. గ్రంథ రచనలో రచయితలు ఎక్కువగా ఉపయోగించే పద్ధతి?

జ. సంశ్లేషణ

22. 'ఆలోచన ఫలితం' అని ఏ పద్ధతిని అంటారు?

జ. సంశ్లేషణ

23. సంశ్లేషణ పద్ధతిలో వేటికి స్థానం లేదు?

జ. సృజనాత్మకత, ఆవిష్కరణ, సంపూర్ణమైన అవగాహన

24. అన్వేషణ పద్ధతి మూల పురుషుడు?

జ. ప్రొ. ఆర్మ్‌స్ట్రాంగ్

25. హూరిస్టిక్ అనే దానికి మూల పదం ఏ భాషా పదం?

జ. గ్రీక్

26. హ్యూరిస్కో అనే పదానికి అర్థం?

జ. నేను కనుగొంటాను

27. ప్రశ్నలు, సమస్యల ద్వారా విద్యార్థికి దారి చూపే పద్ధతి?

జ. అన్వేషణ పద్ధతి

28. ప్రతీది చేయడం ద్వారా నేర్చుకోవడం, స్వతంత్రంగా ఆలోచించడం విద్యారి ఏ పద్ధతిల్థో చేస్తాడు?

జ. అన్వేషణ పద్ధతి

29. ఉపాధ్యాయుడు స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శిగా వ్యవహరించే బోధన పద్ధతి?

జ. అన్వేషణ పద్ధతి

30. అన్వేషణ పద్ధతి గుణం కానిది?

జ. ఉపాధ్యాయునికి శ్రమ తక్కువ

31. అన్వేషణ పద్ధతిలోని దోషం?

జ. మందకొడి విధానం

32. ఆగమ విధాన విస్తరణ రూపం అని పిలిచే పద్ధతి?

జ. ప్రయోగశాల పద్ధతి

33. సమస్యా పరిష్కారంలో పటం సహాయంతో సాధించే పద్ధతి?

జ. రేఖాచిత్ర పద్ధతి

34. సమస్యా పరిష్కార పద్ధతి గుణం కానిది?

జ. విద్యార్థి ఉపాధ్యాయుల మధ్య సంబంధాలుండవు

35. విద్యకు, జీవితానికి ఉన్న అవినాభావ సంబంధాన్ని చూపే పద్ధతి?

జ. ప్రకల్పన పద్ధతి

36. 'ప్రాజెక్టు అంటే సహజ వాతావరణంలో ముందుకు సాగే హృదయపూర్వకమైన కృషి' అని నిర్వచించినవారు?

జ. కిల్‌పాట్రిక్

37. 'ప్రాజెక్ట్ అంటే సహజ వాతావరణంలో పూర్తి చేసే సమస్య' అని నిర్వచించినవారు?

జ. స్టీవెన్‌సన్

38. 'ప్రాజెక్ట్ అంటే పాఠశాలలోకి దిగుమతి చేసిన నిజ జీవితం' అని నిర్వచించినవారు?

జ. బెలార్డ్

39. ప్రాజెక్ట్‌లను మేధా సంబంధమైన, భౌతిక సంబంధమైన ప్రాజెక్ట్‌లుగా విభజించినవారు?

జ. స్టీవెన్‌సన్

40. ప్రాజెక్ట్ ఫలితం దీనిపై ఆధారపడి ఉంటుంది?

జ. ప్రణాళిక రచన

41. ప్రకల్పన పద్ధతి వల్ల విద్యార్థుల్లో ఏ లక్షణాలు అభివృద్ధి చెందుతాయి?

జ. సంఘీభావం, సర్దుబాటుతనం, పని పట్ల గౌరవం